తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శుక్రవారం
27 మార్చి 2026
Follow :

## రసవత్తరంగా ఆమనగల్ బార్ అసోసియేషన్ ఎన్నికలు

- అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు అండెకార్ యాదిలాల్, ముక్తాల విజయ్ కుమార్ గౌడ్‌లు ఘన విజయం



**తలకొండపల్లి మార్చి 26(జనంసాక్షి):** ఆమనగల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదుల నూతన కార్యవర్గం ఎన్నికలు నిర్వహించడం జరిగింది.ఎన్నికల ఆఫీసర్ సీనియర్ న్యాయవాది లక్ష్మణ శర్మ ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి.ఎన్నికల్లో ఆమనగల్ బార్ అసోసియేషన్ కార్యాలయంలో సభ్యత్వం పొందిన 26 మంది న్యాయవాదులకు గాను అందరూ హాజరై తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.అధ్యక్ష పదవికి అండేకార్ యాదిలాల్,దుడ్డు ఆంజనేయులు పోటీలో ఉండగా ఆంజనేయులు పై అండేకార్ యాదిలాల్ విజయం సాధించారు.అదేవిధంగా ప్రధాన కార్యదర్శి పదవికి ముక్తాల విజయ్ కుమార్ మరియు ఏర్పుల రామకృష్ణ పోటీలో ఉండగా రామకృష్ణ పై విజయ్ కుమార్ విజయం సాధించారు.అదేవిధంగా ఉపాధ్యక్షులుగా ఏ.శేఖర్,సంయుక్త కార్యదర్శిగా మధు గౌడ్,కోశాధికారిగా ఎగిరిశెట్టి మల్లేష్,గ్రంథాలయ కార్యదర్శిగా గణేష్ గౌడ్,క్రీడా కార్యదర్శిగా సంతోష్ కుమార్,కార్యవర్గ సభ్యులుగా దేవేందర్ గౌడ్,సర్దార్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా రెండవసారి అధ్యక్షులుగా గెలుపొందిన అధ్యక్షులు అండేకర్ యాదిలాల్,ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ గౌడ్ లను న్యాయవాదులు శాలువాలతో సత్కరించారు.అధ్యక్షులుగా గెలుపొందిన అండేకార్ యాదిలాల్ మాట్లాడుతూ ఆమనగల్ బార్ అసోసియేషన్ అభివృద్ధి కోసం న్యాయవాదుల సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు మల్లేపల్లి జగన్,మల్లేష్ గౌడ్,జానకి రాములు, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్‌తో పాటు న్యాయవాదులు తదితరులు ఉన్నారు.

### కులాలు వేరైనా మతాలు వేరైనా

## మనమంతా ఒక్కటే

**సమాజంలో హిందూ ముస్లింల మధ్య ఐక్యత పెంపొందుతుంది : డిఎస్పి నర్సింగ్ యాదవ్.**



**తాండూరు మార్చి 26(జనంసాక్షి) :** కులాలు వేరైనా మతాలు వేరైనా మనమంతా ఒక్కటేనని డిఎస్పి నర్సింగ్ యాదవ్ పేర్కొన్నారు. గ్రాడ్యుయేట్స్ ఫోరం ఆధ్వర్యంలో గురువారం తాండూర్ లో ఈద్ మిలాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ రిటైర్ ప్రిన్సిపల్ అన్వర్లు హైదరాబాద్ అన్వర్ ఖాన్ మరియు అతిథిగా తాండూర్ డిఎస్పి నర్సింగ్ యాదవ్ , టీఎస్ ఎంఎస్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ వహాబ్ తాండూర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కమల్ అత్తర్ టీఎస్ ఎంఎస్పిఎస్ తాండూర్ అధ్యక్షులు సాధిక్ గ్రాడ్యుయేట్స్ ఫోరం ప్రతినిధులు జిలాని న్యాయవాది మాట్లాడుతూ కుల మతాలకతీతంగా అందరూ కలిసిమెలిసి ఉండాలని మనమంతా భారతీయులం కులాలు వేరైనా మతాలు వేరైనా మనమంతా మనుషులం ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం వల్ల సమాజంలో హిందూ ముస్లింల మధ్య ఐక్యత పెంపొందుతుందని వారు అభిప్రాయపడ్డారు రామ్ రహీం ఒకటేనని అన్నారు. ఈ కార్యక్రమంలోమొయిస్ బేగ్ షేక్ యాసర్ సంజయ్ గౌడ్ న్యాయవాదులు నరేందర్ సింగ్ నాయక్ పట్నం శ్రీనివాస్ స్వేరో శివ కౌన్సిలర్లు జుంటుపల్లి వెంకట్ ఇజాజ్ కౌన్సిలర్ మాజీ కౌన్సిలర్ వెంకన్న గౌడ్ సాయప్ప ముదిరాజ్ ఉద్యమకారుడు వాజిద్ సుదర్శన్ మైనార్టీ టౌన్ మహిళా అధ్యక్షురాలు రిజ్వానా సెక్రెటరీ అమీనా బేగం కమల పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు సైబరాబాద్
# క్లీన్ స్వీప్ ప్రత్యేక డ్రైవ్




➤ మెయిన్‌లో..

### సిఎంసి కమిషనర్ సృజన

శేరిలింగంపల్లి, మార్చి 27 (జనంసాక్షి) : సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నేడు ఓ చారిత్రాత్మక భారీ కార్యక్రమానికి నాంది పడనుంది. పటాన్ చెరువు నుండి మణికొండ వరకు దాదాపు 22 కిలోమీటర్లమేర ' సైబరాబాద్ క్లీన్ స్వీప్' పేరున స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టి ఒకేసారి ప్రధాన రహదారులన్నీ శుభ్రం చేసి ఓ చారిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టం ఉన్నట్లు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన మీడియాకు తెలియజేశారు. ఈ మేరకు గురువారం శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే నేతృత్వంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి సీఎం సి కమిషనర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

## తుల్జా భవాని మాత ఆలయంలో నూతన వసంత క్యాలెండర్ ఆవిష్కరణ

**శేరిలింగంపల్లి, మార్చి 27 (జనం సాక్షి):**
శ్రీ పరాభవ సంవత్సరం దేశ ప్రజలకు, ప్రత్యేకించి శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు ఆయురారోగ్యాలు, సకల శుభాలను ఒసగాలని పంచాంగ కర్త బ్రహ్మశ్రీ గౌరిభట్ల రామకృష్ణ శర్మ తెలియజేశారు. గురువారం శేరిలింగంపల్లి డివిజన్ తారా నగర్ పరిధిలోని శ్రీశ్రీశ్రీ తుల్జా భవాని మాత దేవాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన, 'శ్రీ పరాభవనామ నూతన వసంత క్యాలెండర్'ను ఆలయ ప్రధాన పూజారి ప్రణీత్ శర్మ, ధర్మకర్త మారం శిరీషతో కలిసి ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా రామకృష్ణ శర్మ మాట్లాడుతూ, శేరిలింగంపల్లి ప్రాంతంలోనే ప్రాశస్త్యం కలిగిన శ్రీశ్రీశ్రీ తుల్జా భవాని మాత ఆలయానికి వచ్చుడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. కోరిన కోరికలు ఈడేర్చే జగన్మాతగా తుల్జా భవాని కీర్తి పొందిందని, ప్రతినిత్యం భక్తులు అమ్మవారి దర్శనానికి వచ్చి మొక్కులు తీర్చుకోవడం ఆహ్వానించదగ్గ పరిణామమని పేర్కొన్నారు.
భారతదేశం వేదభూమి అని, సాక్షాత్తు దైవమే నడయాడిన



దివ్యభూమి అని, ఇక్కడ జన్మించిన ప్రతి ఒక్కరూ కారణజన్ములేనని ఆయన అభివర్ణించారు. ఆధ్యాత్మిక చింతనతో అమ్మవారి సేవకు పాత్రులైన వారికి ఎలాంటి ఇబ్బందులు రావని, తుల్జా భవాని అమ్మవారి దివ్య ఆశీస్సులతో శేరిలింగంపల్లి ప్రజలందరూ సుఖశాంతులు, సకల ఐశ్వర్యాలు పొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు రేణుక, పవన్ కుమార్, సత్యం, తారా నగర్ వాసులు, పరిసర ప్రాంత భక్తులు పాల్గొన్నారు.

## మంబాపూర్ శ్రీ శారదా విద్యా మందిర్ ప్రభంజనం

- ప్రభుత్వ గురుకుల 5వ తరగతి ప్రవేశాల్లో 41 మంది విద్యార్థుల ఎంపిక
- గత 10 ఏళ్లలో 520 మందికి పైగా ఉచిత సీట్లు
- నాణ్యమైన విద్యతో రైతు, పేద విద్యార్థులకు ఉన్నత విద్య అవకాశాలు

**తాండూరు, మార్చి 26 (జనం సాక్షి):** వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామంలోని శ్రీ శారదా విద్యా మందిర్ పాఠశాల విద్యార్థులు ప్రభుత్వ గురుకుల 5వ తరగతి ప్రవేశ పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబరిచి సత్తా చాటారు. ఈ ఏడాది నిర్వహించిన పరీక్షల్లో పాఠశాల నుంచి 41 మంది విద్యార్థులు వివిధ గురుకులాల్లో ఉచిత సీట్లు సాధించారు.
విజేతల వివరాలు:
53 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 41 మంది ఉత్తీర్ణులయ్యారు.
తెలంగాణ జనరల్ గురుకులాలు: 12 మంది
మహాత్మా జ్యోతిరావు పూలే (బీసీ) గురుకులాలు: 17 మంది
సోషల్ వెల్ఫేర్ (ఎస్సీ) గురుకులాలు: 17 మంది
2014 నుంచి ఇప్పటివరకు మొత్తం 520 మంది విద్యార్థులు వివిధ




ప్రభుత్వ గురుకులాల్లో ఉచిత సీట్లు సాధించారని పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్ సంతోష తెలిపారు. నాణ్యమైన విద్య అందించడం ద్వారా ప్రతి సంవత్సరం ఇన్ని సీట్లు సాధించగలుగుతున్నామని ఆమె హర్షం వ్యక్తం చేశారు.మంబాపూర్, రుక్మాపూర్, జనగాం, మారేపల్లి తండా, చైతన్య నగర్, కొండాపూర్, మదనంతపూర్, ఖానాపూర్, రేగొండి తదితర గ్రామాల తల్లిదండ్రులు ప్రిన్సిపల్ సంతోష్ మరియు ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ గురుకులాల్లో సీట్లు సాధించడం ద్వారా పేద విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్య ఉచితంగా అందుతోందని వారు సంతోషం వ్యక్తం చేశారు.

# ఘనంగా కామ్రేడ్ ధర్మ భిక్షం 15వ వర్ధంతి వేడుకలు



**అబ్దుల్లాపూర్మెట్, (జనంసాక్షి):** నల్లగొండ మాజీ పార్లమెంటు సభ్యులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు, గీత కార్మి కుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ బొమ్మగాని ధర్మ భిక్షం 15వ వర్ధంతిని సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అబ్దుల్లాపూర్మెట్ కేంద్రంలో ఉన్న ధర్మ భిక్షం విగ్రహానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ ధర్మ భిక్షం జీవితాంతం నిరుపేదల పక్షాన నిలబడి ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడిన మహానేత అని కొనియాడారు. అనేక భూ పోరాటాలకు నాయకత్వం వహించి పేదలకు భూములు పంపిణీ చేయించారని గుర్తుచేశారు. ఫ్లోరిన్ సమస్యతో బాధపడుతున్న ప్రాంతాల ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని పార్లమెంట్‌లో గళమెత్తిన నాయకుడని పేర్కొన్నారు. గీత కార్మికుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాలు చరిత్రలో నిలిచిపోయాయని, వారి సంక్షేమానికి చట్టబద్ధ హామీలు సాధించడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. ధర్మ భిక్షం సేవలకు గౌరవంగా ట్యాంక్ బండ్‌పై ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, సూర్యాపేట జిల్లాకు ఆయన పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ మండల కార్యదర్శి అజ్మీర్ హరి సింగ్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కరాచారి, మాజీ ఎంపీపీ బబ్బురి మంజుల దేవేందర్ గౌడ్, మాజీ జెడ్పీటీసి బిగి దాసు గౌడ్, బాటసింగారం రైతు సేవ సహకార సంఘం మాజీ చైర్మన్ పురం యాదిరెడ్డి, అబ్దుల్లాపూర్ మాజీ ఉపసర్పంచ్ తోర్పునూరి ప్రవీణ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ధర్మ భిక్షం సేవలను స్మరించుకున్నారు.

# అరకొర బడ్జెట్ పై ప్రజల ఆశలు ఆవిరి

- తాండూర్ మున్సిపల్ బడ్జెట్‌పై ఆవేదన వ్యక్తం
- ఎడవ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ ఇర్షద్



**తాండూరు (జనంసాక్షి):** తాండూర్ మున్సిపాలిటీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఎడవ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ ఇర్షద్ తీవ్ర నిరాశ వ్యక్తం చేశారు.. ప్రజల ఆశలను నెరవేర్చే విధంగా ఉండాల్సిన బడ్జెట్‌లో ముఖ్యమైన పథకాలకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీలు గానీ, ఇందిరమ్మ ఇళ్ల వంటి పేదల సంక్షేమ పథకాలు గానీ బడ్జెట్‌లో ఎక్కడా కనిపించలేదని విమర్శించారు. డీపీఆర్ కోసం ఖర్చు చేసిన రూ. 38.50 లక్షల రూపాయలపై పూర్తి వివరాలు లేకపోవడం పారదర్శకతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. మెప్మా విభాగానికి కేటాయించిన నిధుల వినియోగంపై కూడా సరైన వివరాలు ఇవ్వలేదన్నారు. దాదాపు 70 వేల జనాభా ఉన్న తాండూర్ పట్టణానికి ఎమ్మెల్యే ఫండ్ కేవలం రూ. 1 కోటి మాత్రమే కేటాయించడం చాలా తక్కువ. ఈ స్థాయి పట్టణానికి కనీసం రూ. 20--30 కోట్ల వరకు నిధులు అవసరం ఉన్నప్పటికీ, ఇంత తక్కువ కేటాయింపు చేయడం విచారక రమన్నారు. ఎంపీ ఫండ్ కేవలం రూ. 50 లక్షలు మాత్రమే ఇవ్వడం ప్రజల ఆకాంక్షల కు విరుద్ధమన్నారు. ప్రజలు మంచి మెజార్టీ ఇచ్చినా, అభివృద్ధి విషయంలో సరైన స్పందన కనిపించడం లేదన్నారు బీజేపీ నాయకులు పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతు న్నప్పటికీ, వారి ఎంపీ ఫండ్ కేటాయి ంపులు మాత్రం నిరాశ కలిగిస్తున్నాయి. ఎమ్మెల్సీ కూడా పెద్దగా హామీలు ఇస్తున్నప్పటికీ, తాండూర్ అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా కేటాయించక పోవడం ఆశ్చర్యకర మన్నారు. తాండూర్ ప్రజల అభి వృద్ధి కోసం సరైన ప్రణాళిక, పారదర్శకత, తగిన నిధుల కేటా యింపు అత్యవసరమన్నారు. ఈ బడ్జెట్ ప్రజల అవసరాలకు అనుగుణంగా లేదు అని స్పష్టం చేశారు.

# బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

- అభివృద్ధి చూసి ఓర్వలేకనే లేనిపోని ఆరోపణలు
- కాంగ్రెస్ హయాంలో నే అభివృద్ధి పరుగులు
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జన్నె నాగప్ప



**తాండూరు (జనంసాక్షి):** ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రత్యేక కృషితో ఈ ఆర్థిక సంవత్సరంలో తాండూర్ నియోజకవర్గానికి గతంలో ఎప్పుడూ లేని విధంగా దాదాపు రూ. 25 కోట్ల నిధులు మంజూరయ్యాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జన్నె నాగప్ప తెలిపారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన తరువాత గ్రామాలకే పరిమితం కాకుండా నియోజకవర్గంలోని ప్రధాన రహ దారులు, బ్రిడ్జి పనులు వేగంగా ప్రారంభమై ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్నాయని పేర్కొ న్నారు. కొంతమంది నాయకులు నియోజక వర్గంలో అక్రమంగా ఇసుక, ఎర్రమట్టి తరలి ంపు జరుగుతుందని చేస్తున్న ఆరోపణలను ఆయన ఖండించారు. గతంలోలా కాకుండా ప్రస్తుతం రెవెన్యూ అధికారుల అనుమతితో ప్రభుత్వ పనుల కోసం మాత్రమే ఇసుక తరలింపు జరుగుతోందని స్పష్టం చేశారు. ముఖ్యంగా కోట్‌పల్లి ప్రాజెక్ట్, చించోలి ప్రధాన రహదారుల పనుల కోసం మాత్రమే ఇసుక వినియోగిస్తున్నామని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అనుమతులు లేకుం డా పనులు జరిపిన వారు ఇప్పుడు అభివృ ద్ధిని చూడలేక తప్పుడు ఆరోపణలు చేస్తు న్నారని విమర్శించారు. బీఆర్ఎస్ సర్పంచ్‌లు ఉన్న గ్రామాలకు నిధులు కేటాయిం చలేదనే ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని తెలిపారు. సిరిగిరిపేట్‌కు రూ. 17 లక్షలు, మిట్టబా స్పల్లికి రూ. 7.5 లక్షలు, జీన్గుర్తికి రూ. 8 లక్షలు ప్రహరీ గోడలు, సీసీ రోడ్ల నిర్మాణా నికి కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు అదే విధంగా తాండూర్ మండలంకు ఈ ఆర్థిక సంవత్సరంలో 63 పనులకు గాను దాదాపు రూ. 4.30 కోట్లు అభివృద్ధి పనులు గ్రామాలలో జరుగుతు న్నాయని, మార్చి నెలాఖరుకు పనులు పూర్తి కాబోతు న్నాయని తెలిపారు. ఇంకా నియోజకవర్గంలోని ప్రధాన రహదారుల పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని, తాండూర్ మండలం లో బెల్కటూర్ బ్రిడ్జి, బొంకూర్ బ్రిడ్జి, కరణ్‌కోట్ రోడ్, సిరిగిరిపేట్-అల్లాపూర్ రోడ్‌తో పాటు రాంపూర్ కింది తండా, మీది తండా ప్రాంతాల్లో కూడా పనులు త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ మీడి యా సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో భోజనం అందించాలి

**నియోజకవర్గ ఎన్.ఎస్.యుఐ నాయకుడు ప్రేమ్ కుమార్**



**తాండూరు (జనంసాక్షి):** విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో భోజనం అందించాలని నియోజకవర్గ ఎన్.ఎస్.యుఐ నాయకుడు ప్రేమ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం పెద్దేముల్ మండల పరిధిలోని రామ్ సింగ్ తండా లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడానికి నియోజకవర్గ ఎన్.ఎస్.యుఐ నాయకుడు ప్రేమ్ కుమార్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి సమస్య లు అడిగి తెలుసుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందజేయాలని కోరారు. అదేవిధంగా నేటి బాలలే రేపటి పౌరులు గా ఎదగాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటే ఎన్.ఎస్.యుఐ అధ్వర్యంలో ముందుంటా మన్నారు. విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడుతామన్నారు.

# పదవి ఉన్నా లేకున్నా పనిలో ఉంటా

**కళ్లెం నవజీవన్ రెడ్డి**

**హయత్ నగర్, (జనంసాక్షి):** హయత్ నగర్ తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఉమ్మడి హయత్ నగర్ డివిజన్ పరిధిలోని లక్ష్మి ప్రియా కాలనీ, దుర్గా నగర్, పి ఆ టి కాలనీ, గాయత్రీ నగర్, సామ నగర్ నుండి ఓల్డ్ నేషనల్ హైవే వరకు కొనసాగుతున్న భూగర్భ డ్రైనేజ్ ట్రంక్ లైన్, డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న మంచినీటి పైప్‌లైన్ పనుల పురోగతిని హయత్ నగర్ జలమండలి కార్యాలయంలో సంబంధిత అధికారులను కలిసి సమీక్షిం చారు. ఈ సందర్భంగా వారు జలమండలి డీజీఎం నాగరాజ్, మేనేజర్ ప్రియాంక లను కలిసి పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పదవిలో ఉన్నా లేకున్నా హయత్ నగర్ డివిజన్ అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని వారు తెలిపారు.



# వాణిజ్య సముదాయాలు అమ్మడం సరికాదు

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**




**ముషీరాబాద్, (జనంసాక్షి):** మరమ్మతులు ఇతర పనుల పేరుతో తాత్కాలిక ప్రయోజనాలు చూసి వాణిజ్య సముదాయాలు అమ్మడం సరైంది కాదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. ఈ మేరకు హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద గురువారం డబుల్ బెడ్ రూమ్ కాలనీల వాణిజ్య సముదాయాలను వేలంద్వారా విక్రయాల్ని ఆపాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లా డుతూ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని 16 డబుల్ బెడ్ రూమ్ కాలనీల్లో దాదాపు 92 వాణిజ్య సముదా యాలను వేలంపాట ద్వారా విక్రయిం చాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించినట్టు అందుకు తగిన ఏర్పాటు చేయాలని, ఈనెల చివరి లోగా వేలం పాటలు వేయాలని జిల్లా కలెక్టర్ ప్రకటిం చడాన్ని సిపిఎం పార్టీతరపునవ్యతిరేకిస్తూ, తీవ్రంగా ఖండిస్తు న్నామన్నారు. వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నిర్ణయాన్ని ఉపసంహరిం చుకోవాలని డిమాండ్ చేశారు. 2బి హెచ్ కాలనీలో అసంపూర్తి ఉన్న పనులను పూర్తి చేయ డానికి, పనులు చేపట్టడానికి ప్రభుత్వమే తగిన బడ్జెట్ కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టాల న్నారు. ఈ మహా ధర్నాలో సిపిఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి పి. సత్యం, కార్యవర్గ సభ్యులు కే రవి, రాజశేఖర్, జి. శ్రీనివాస్, విజయ్ పాల్గొన్నారు.

# విద్యార్థులు బాధ్యయుత పౌరులుగా ఎదగాలి

- జాతీయ భద్రత సలహా మండలి ఎన్ఎస్ఏబి డీఆర్డీవో మాజీ చైర్మన్ డాక్టర్ జీ.సతీష్ రెడ్డి
- జేబీ విద్యాసంస్థల్లో ఘనంగా 26వ వార్షికోత్సవ వేడుకలు



**మొయినాబాద్ (జనంసాక్షి):** విద్యార్థులు ఉపాధ్యాయుత పౌరులుగా ఎదగాలని, జాతీయ భద్రత సలహా మండలి (ఎన్ఎస్ఏబి) సభ్యులు డీఆర్డీవో మాజీ చైర్మన్ డాక్టర్ జీ.సతీష్ రెడ్డి సూచించారు. మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎన్కేపల్లి లోగల జేబీ విద్యాసంస్థల్లో బుధవారం రాత్రి 26వ వార్షికోత్సవ వేడుకల్లో జాతీయ సలహా మండలి ఎన్ఎస్ఏబి, డీఅర్డీవో మాజీ చైర్మన్ డాక్టర్ జీ.సతీష్ రెడ్డి, ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ టీ.సుబ్రహ్మణ్యేశ్వర రావులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ భద్రత సలహా మండలి ఎన్ఎస్ఏబి, డీఆర్డీవో మాజీ చైర్మన్ డాక్టర్ జీ. సతీష్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని, విద్యార్థులు సేవ, వృత్తులలో పట్టుదల, కరుణ అంకితభావంతో సమాజానికి అర్థవంతంగా సేవ చేయాలని ఆయన పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో విద్యార్థుల ఆవిష్కరణ, పరిశోధన, సాంకేతిక పురోగతిలు ఎంతో అవసరమని, విద్యార్థులు శాస్త్రీయ ఆలోచన విధానాన్ని పెంపొందించుకోవాలన్నారు. అనంతరం కళాశాలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను బంగారు పథకాలతో పాటు ఒక్కొక్కరికి 12 వేల నగదు బహుమతితో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జేపీ విద్యాసంస్థల కార్యదర్శి జేవీ. కృష్ణారావు, ఆయా కళాశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, నిర్వహకులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



# బోడుప్పల్ గౌడ సంఘంలో అందరికి సమాన హక్కులు ఉండాలి

- 180 మంది సభ్యుల శ్రేయస్సును కాపాడటమే నా ధ్యేయం
- వ్యక్తిగతంగా తిట్టాలి అంటె తిట్టండి కానీ సభ్యలను రోడ్డుపాలు చేయకండి
- ఇక నుండి ఏ.బి కేటగిరీ అనేది లేదు అందరం సమానమే
- మీడియా సమావేశంలో మాట్లాడిన పొన్నం రవి గౌడ్



**బోడుప్పల్ (జనంసాక్షి):** బోడుప్పల్ గౌడ సంఘం సొసైటీలో అందరం సమాన వాటదారులుగా ఉండాలని ఏ.బి కేటగిరీ అనేది ఉండ కూడదని పొన్నం రవి గౌడ్ అన్నారు.గురువారం బోడుప్పల్ పరిదిలోని రవి గౌడ్ నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరు వ్యక్తులు పనిగట్టుకొని నన్ను ఎదుర్కొనే శక్తిలేక నాపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని సొసైటీ కోసం నేను దేనినైన ఎదుర్కొవడానికి సిద్దంగా ఉన్నానని తెలిపారు.సొసైటీ నా వల్లనే బ్రతుకుతుందని అనని మాటలను అన్నట్లు బదానం చేస్తూ కొందరి చేతులోకి సొసైటీని తీసుకొని ఇష్టం రాజ్యంగ వ్యవహారించడానికి పూనుకున్నారని వారి ఆటలు సాగవని సొసైటీని కాపాడడంతో పాటు 180 మంది సభ్యుల బాగోగులు చూడడమే నా ధ్యేయమని అన్నారు.ఒకే కులంలో ఏ.బి కేటగిరిగా విభజించి పంపకాలు చేయడం భావ్యం కాదన్నారు. సొసైటికి సంబందించిన ఇందిర నగర్ స్థలం కబ్జా చేసిన అని అంటున్నరు ఏడు సంవత్సరాలుగా కిరాయి ఎవరు తీసుకుంటున్నరు అట్టి డబ్బులు ఎక్కడికి పోయాయో లెక్కలతో సహ చెప్పాలని అన్నారు.ఇందిర నగర్ స్థలం మా పేరు మీద ఉంది నేను సొసైటీ పేరు మీద రిజిస్ట్రేషన్ చేస్తా అలాగే మెయిన్ రోడ్డుపై ఉన్న కల్లు కాంపౌండ్ స్థలం ఎవరి పేరు మీద ఉన్నదో వాళ్లు కూడ వచ్చి సొసైటీ పేరుపై రిజిస్ట్రేషన్ చేయాలని డిమాండ్ చేశారు.రోడ్డు వెడల్పులో భాగంగా కల్లు కాంపౌండ్ ప్రహరీని మున్సిపల్ అదికారులు కూల్చితే నేను కూలగొట్టించిన అని పుకార్లు తీస్తూన్నారని,నేను కూలగొట్టమని మున్సిపల్ అదికారులు ఎవరైన చెబుతే ఆ క్షణమే నేను నా కొడుకులము సొసైటీ నుండి వెల్లిపోతామని ఈ చాలెంజ్ ను స్వీకరిస్తారా అని తెలిపారు.అఖిలపక్షంలో మాట్లాడుదాం అంటే మాట్లాడడానికి కూడ సిద్దంగా ఉన్నట్లు తెలిపారు. సొసైటీలో మొదట ఉన్నవాళ్లకు ఎంత విలువ ఉంటదో చివరి వ్యక్తికి కూడ అదే విలువ ఉంటుందని ఈ రోజు నుండి బోడుప్పల్ గౌడ సంఘంలో ఏ.బి అనే కేటగిరి అనేది ఉండదని సమానంగా డబ్బులు ఇస్తానని బి కేటగిరి సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పొన్నం తరుణ్ గౌడ్, వర్కాల బాలమణి, వి.లింగం గౌడ్, అశోక్ గౌడ్, వర్కాల శివకుమార్ గౌడ్, నర్సింహ్మా, కె.రవి, సత్యనారాయణ, తీన్మార్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల కోసం అనునిత్యం పోరాడిన వ్యక్తి ధర్మబిక్షం

- మొయినాబాద్ మండల కేంద్రంలో కామ్రేడ్ ధర్మ బిక్షం 15వ వర్ధంతి వేడుకలు



**మొయినాబాద్, మార్చ్ 26, (జనంసాక్షి):** బడుగు బలహీన వర్గాల కోసం అనునిత్యం పోరాడిన వ్యక్తి కామ్రేడ్ ధర్మదీక్షమని, సిపిఐ మండల కార్యదర్శి కే శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం మొయినాబాద్ మండల కేంద్రంలోని కామ్రేడ్ ధర్మదీక్షం 15వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ సీనియర్ నాయకుడు గౌడ సంఘం చేవెళ్ల నియోజకవర్గం బాధ్యుడు ఎం సుధాకర్ గౌడ్, బాలరాజ్ గౌడ్ లు అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీత పని వాళ్ల సంఘం కోసం బడుగు బలహీన వర్గాల కోసం అనునిత్యం ఎర్రజెండా నీడన పోరాటం చేసిన యోధుడు కామ్రేడ్ ధర్మబీక్షమని వారు అన్నారు. గీసే వానికి చెట్టు అని ప్రతి సొసైటీ గ్రామాలలో ఐదు ఎకరాలలో తాటి ఈత వనముల చెట్లను పెంచడానికి ప్రభుత్వం సహాయపడాలన్నారు. గీతా కార్మికులకు వృద్ధాప్య పింఛన్ 50 సంవత్సరాలకి ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మండల సిపిఐ నాయకులు, గౌడ సంఘం నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## తుమ్మలపల్లి గ్రామంలో 10 లక్షలతో సిసి రోడ్ పనులు



**మర్పల్లి మార్చి 26 (జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం నిధులతోనే గ్రామాల అభివృద్ధి వికారాబాద్ జిల్లా దిశా కమిటీ మెంబర్, వికారాబాద్ నియోజకవర్గ బిజెపి అసెంబ్లీ కోఆర్డినేటర్ వడ్ల నందు, మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మర్పల్లి మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ కర్నే రాజు ఆధ్వర్యంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో 10 లక్షల సిసి రోడ్డు పనులను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న అభివృద్ధి మాత్రం శూన్యమని, ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను మరిచి పాలన చేస్తున్నారన్నారు. 2 లక్షల రుణమాఫీ చేశామని, ప్రతి ఒక్కరికి రైతు భరోసా అని రైతులను మోసం చేస్తుందన్నారు. గ్రామ సర్పంచ్ రాజు మాట్లాడుతూ గ్రామ గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, గ్రామాభివృద్ధి కోసం నిరంతరం పాటుపడతానని, గ్రామంలో మంచినీటి సౌకర్యం, వీధి దీపాలు, పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు లక్ష్మణ్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీమంత్ కుమార్, సీనియర్ నాయకులు బలరాం గౌడ్, భద్రాన, గణేష్, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రామంతాపూర్‌లో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ధర్నా పీజుల పెంపుపై ఆందోళన



**రామంతాపూర్ (జనంసాక్షి):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో రామంతాపూర్‌లో విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల పెంపు, ఫీజు తిరిగి చెల్లింపు సమస్యలపై విద్యార్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జాతీయ రహదారిపై రాస్తా రోకో చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులపై ఆర్థిక భారాన్ని మోపుతోందని విమర్శించారు. 2026-27 బడ్జెట్‌లో విద్యకు కేవలం 8 శాతం మాత్రమే కేటాయించడం అన్యాయమని పేర్కొన్నారు. విద్యాశాఖకు కనీసం 15 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.

## హబ్సిగూడలో ఆర్టిజన్ కార్మికుల ధర్నా

**హబ్సిగూడ మార్చి 26 ( జనంసాక్షి):** టీజీఎస్పీడీసీఎల్ డివిజన్ కార్యాలయం వద్ద ఆర్టిజన్ కార్మికులు భారీగా ధర్నా నిర్వహించారు. తమకు రెగ్యులర్ ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రాస్తా రోకోకు దిగారు.కార్మికులు మాట్లాడుతూ, చాలా కాలంగా తాము తక్కువ వేతనాలతో పని చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, విధుల్లో భద్రత కల్పించాలని కోరారు. లేకపోతే మరింతగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు. పరిస్థితిని అదుపులో ఉంచేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.



## ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయవ్యాధి నిర్మూలన ప్రతిజ్ఞ



**ఉప్పల్ మార్చి 26 (జనంసాక్షి):** ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయవ్యాధి రహిత భారత్ లక్ష్యంగా ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. వంద రోజుల క్షయవ్యాధి అవగాహన కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఉమా గౌరీ, కార్యక్రమ అధికారి డాక్టర్ శ్రీదేవి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్షయవ్యాధి నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని తెలిపారు. ముందస్తు పరీక్షలు, సరైన చికిత్సతో క్షయవ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చని ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ, లక్షణాలు కనిపించిన వెంటనే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, స్థానికులు పాల్గొని క్షయవ్యాధి నిర్మూలనకు కట్టుబడి ప్రతిజ్ఞ చేశారు.

## అంబర్‌పేట్‌లో గ్యాస్ సంక్షోభం.. 2 కిలోమీటర్ల క్యూలు, ఆటో డ్రైవర్ల ఆగ్రహం



**అంబర్పేట్ (జనంసాక్షి):** అంబర్‌పేట్‌లోని గ్యాస్ బంక్ ఎదుట ఆటో డ్రైవర్లు భారీగా ఆందోళనకు దిగారు. ఎల్పీజీ కోసం సుమారు 2 కిలోమీటర్ల మేరకు దాదాపు 500కి పైగా ఆటోలు క్యూలో నిలిచాయి. గత రాత్రి నుంచే గ్యాస్ కోసం వేచి చూస్తున్నప్పటికీ సరఫరా లేకపోవడంతో డ్రైవర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.గ్యాస్ అందుబాటులో లేకపోవడం వల్ల రోజువారీ ఆదాయం దెబ్బతింటోందని, కుటుంబాలను పోషించడం కష్టమవుతోందని డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది డ్రైవర్లు గ్యాస్ బంక్ నిర్వాహకులతో వాగ్వాదానికి కూడా దిగారు. ఈ నేపథ్యంలో తక్షణమే గ్యాస్ సరఫరా పునరుద్ధరించాలని, సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని ఆటో డ్రైవర్లు డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులు స్పందించి త్వరగా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు భరోసా

### మాజీ డిప్యూటీ మేయర్ పి.రాజేందర్ రెడ్డి



**రాజేంద్రనగర్, (జనంసాక్షి):** నిరుపేదల జీవితాల్లో సీఎం రిలీఫ్ ఫండ్ తో బ్రతుకు మీద భరోసా కల్పిస్తుందని మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు గురువారం రాజేంద్రనగర్ మండల పరిధిలోని హైదర్షాకోట్ గ్రామానికి చెందిన లావేటి శైలజకు సీఎంఎఫ్ఆర్ రూ. 26వేల చెక్కు మంజూరు కావడంతో ఆయన లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరంగా మారిందని అన్నారు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న ప్రతి పేదవాడికి సీఎం రిలీఫ్ ఫండ్ మరో పునర్జన్మలా మారుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సంతోష్ ముదిరాజ్, మాజీ వార్డు సభ్యుడు రవికాంత్ రెడ్డి, నాయకులు సంజీవ్ రెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులపై సుప్రీంకోర్టు తీర్పును పున:సమీక్షించాలి

### కేవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య

**యాలాల (జనంసాక్షి) :** దళిత క్రైస్తవులకు ఎస్సి హోదా ఉండదు అంటూ తాజాగా వెలువరించిన సుప్రీంకోర్టు తీర్పును పున:సమీక్షించాలని కేవిపిఎస్ జిల్లా కమిటీ పేర్కొన్నది. ఈ మేరకు గురువారం కేవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య మీడియాతో మాట్లాడారు. ఈ తీర్పు పూర్తిగా రాజ్యాంగస్ఫూర్తికి అనుకూలంగా లేదన్నారు. ముఖ్యంగా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 , ఆర్టికల్ 25 లను నేరుగా ఉల్లంఘిస్తున్నదని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వంపై కూడా న్యాయ స్థానాల ద్వారా మైనార్టీల పై కక్ష తీర్చుకుంటుందని చెప్పారు. ఆర్టికల్ 15 ప్రకారం మతం కులం ఆధారంగా వివక్ష చూపరాదని రాజ్యాంగం స్పష్టంగా చెబుతుందని అలాగే ఆర్టికల్ 25 ప్రతి పౌరుడికి తనకు నచ్చిన మతాన్ని అనుసరించే స్వేచ్ఛను ఇస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ఒక వ్యక్తి మత మార్పిడి చేసుకున్న కారణంగా అతనికి లభించే సామాజిక రక్షణలను తొలగించడం రాజ్యాంగ స్ఫూర్తిని విస్మరిస్తుందన్నారు. మత స్వేచ్ఛ ఆధ్యాత్మికం అయితే కులం సామాజిక సమస్య అన్నారు. కుల హక్కులతో అనుసంధానం చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం తప్పనిసరిగా ఈ తీర్పుపై పునర్విచారణ కోరుతూ సుప్రీంకోర్టులో అప్పీల్ దాఖలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అణగారిన వర్గాల హక్కులను కాపాడటం కేంద్ర ప్రభుత్వ బాధ్యతఅన్నారు. కేంద్రం మౌనం వహించకూడదని క్రైస్తవం,ఇస్లాం లేదా బౌద్ధం వంటి మతాలకు మారినప్పటికీ షెడ్యూల్డ్ కులాలకు చెందిన వ్యక్తులు సామాజికంగా ఎదుర్కొనే కుల వివక్ష పూర్తిగా తగ్గిపోలేదని ఆయన గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన కారంచేడు,చుండూరు ఘటనలను ఉదాహరణగా ప్రస్తావిస్తూ,మత మార్పిడి జరిగినా కుల ఆధారిత హింస ఇంకా కొనసాగుతూనే ఉందని తెలిపారు. సుప్రీంకోర్టు ఈ తీర్పును పున:సమీ క్షించాలని కేంద్రం రివ్యూ పిటీషన్ వేయాలని కేవిపిఎస్ వికారాబాద్ జిల్లా కమిటీ కోరింది. ఇది దేశంలో ఉన్న కఠిన సామాజిక వాస్తవాన్ని ప్రతిబింబిస్తోందని అన్నారు. ఈ తీర్పు వల్ల



క్రైస్తవం లేదా ఇస్లాం మతాలను అనుసరించే లక్షలాది అణగారిన పౌరులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా ఎస్సి/ఎస్టి అట్రాసిటీ చట్టం కింద లభించే రక్షణలు వారికి అందకపోవడం,వారి భద్రతపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందని అన్నారు. ఇక ఈ సమస్యపై సమగ్ర అధ్యయనం చేయడానికి ఏర్పాటు చేసిన జస్టిస్ కె.జి.బాలకృష్ణన్ కమిటీ నివేదిక ఇంకా వెలువడకపోవడం సరికాద న్నారు. ఈ నివేదికను కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూ ర్వకంగా ఆలస్యం చేస్తోందని,ఇది ఒక పెద్ద స్థాయి కుట్రగా చేస్తుందన్నారు. ఈ తీర్పు మత స్వేచ్ఛ, సమానత్వం,సామాజిక న్యాయం వంటి రాజ్యాంగ విలువలపై ప్రభావం చూపే అంశంగా మారిందన్నారు. అణగారిన వర్గాల హక్కులను పరిరక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలుతీసుకోవాలని,అవసరమైతే న్యాయపరమైన మార్గాల్లో ఈ తీర్పును చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# మామిడి సీజన్‌కు విస్తృత ఏర్పాట్లు

- రైతులకు ఎలాంటి ఇబ్బందులు రానివ్వం
- చిలుక మధుసూదన్ రెడ్డి

**అబ్దుల్లాపూర్మెట్, (జనంసాక్షి):** మామిడి సీజన్ నేపథ్యంలో రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది మరింత అధిక దిగుబడి సాధిస్తామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. బాటసింగారం పండ్ల మార్కెట్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమన్వయ సమీక్ష సమావేశంలో రైతులు, వర్తకులు, సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఏర్పాట్లపై సమగ్రంగా చర్చించారు. మామిడి సీజన్‌లో మార్కెట్‌కు భారీగా పండ్లు తీసుకువచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రైతులకు గిట్టుబాటు ధరలు అందేలా వర్తకులు సహకరించాలని కోరుతూ, మార్కెట్‌లో విశ్రాంతి గదులు, తాగునీరు, వైద్య సదుపాయాలు వంటి అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని చెప్పారు. పెద్ద సంఖ్యలో వాహనాలు



రానున్న నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, అవసరమైతే పోలీస్ అవుట్‌పోస్ట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. అలాగే నిఘా కెమెరాలు ఏర్పాటు చేసి భద్రతను బలోపేతం చేస్తామని చెప్పారు. మామిడి పండ్ల పరిపక్వత కోసం అనధికార రసాయనాలు వాడకూడదని హెచ్చరిస్తూ, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆమోదించిన ఇథిలీన్ పదార్థాలనే ఉపయోగించాలని సూచించారు. రైతులను ఇబ్బందులకు గురిచేసే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని, నిఘా, విజిలెన్స్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తాయని పేర్కొన్నారు. గత ఏడాది మార్కెట్‌లో సుమారు 1.40 లక్షల మెట్రిక్ టన్నుల మామిడి దిగుబడి నమోదైందని, ఈ ఏడాది దానిని మించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రతి వారం పాలకవర్గం సమావేశమై పరిస్థితులను సమీక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర చారి, సభ్యులు జైపాల్ రెడ్డి, బండి మధుసూదన్ రావు, రఘుపతి రెడ్డి, అంజయ్య, నవరాజ్, లక్ష్మి, గణేశ్ నాయక్, గోవర్ధన్ రెడ్డి, వెంకటేశ్వర్లు గుప్తా, ఇబ్రహీం తదితరులు, మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# గ్రామా అభివృద్దే లక్ష్యం

- దోర్నాల పల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా
- సీసీ రోడ్డు పనులు ప్రారంభం
- సర్పంచ్ సత్యనారాయణరెడ్డి

**దోమ మార్చ్ 26 (జనంసాక్షి):** దోమ మండల పరిధిలోని దోర్నాలపల్లి గ్రామంలో సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం గ్రామపంచాయతీ పరిధిలోని ఎంజి ఎన్ఆర్ఈజీఎస్ కింద ఐదు లక్షల రూపాయల సీసీ రోడ్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దోర్నాలపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేయడమేఆదర్శ ప్రథమ లక్ష్యం అన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించి అభివృద్ధిని కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, పి. నాగేందర్ రెడ్డి,ఉప సర్పంచ్ ఉప్పరి రాములు, మాజీ సర్పంచ్ వెంకన్న, సెక్రెటరీ జమీల్, రాములు, పట్లోళ్ల నరసింహారెడ్డి, దామోదర్ రెడ్డి, పి. నర్సిములు, ఐలప్ప, ఆంజనేయులు,



యాదయ్య,తదితరులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.....

# విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం పెంపోందించడానికే పోటీలు

**మేడ్చల్ జిల్లా ఆర్‌టిఏ మెంబర్ జైపాల్ రెడ్డి**



**శామీర్ పేట్, (జనంసాక్షి):** మల్కాజిగిరి కార్పొరేషన్ పరిధిలోని శామీర్‌పేట్ డివిజన్‌లో ఉన్న దేవరయాంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల్లో పఠనాభిరుచి పెంపొందించేందుకు పుస్తక సమీక్ష కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలేశ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ బేజగం ఆనంద్ రావు ,డాక్టర్ సింగం రామ రావు ,డాక్టర్ ప్రహ్లాద్ ,జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి ,శ్రీ సీతారామ స్వామి దేవస్థానం మాజీ ఛైర్మన్లు దాసరి గోపాల్ రెడ్డి ,పేండం లక్ష్మి నారాయణ ,మాజీ ధర్మకర్త పట్నం నర్సింహారెడ్డి ముఖ్య అతిధులుగా హాజర య్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమకు నచ్చిన మహా నీయుల జీవిత చరిత్రలను చదివి వాటి గురించి వివరణాత్మకంగా సమీక్షలు చేశారు. ముఖ్యంగా శ్రీకృష్ణుడు, జవహర్ లాల్ నెహ్రూ,సుభాష్ చంద్ర బోస్, స్వామి వివేకానంద,అబ్దుల్ కలాం,మదర్ తెరిసా వంటి మహనీయుల గురించి వివరించి, వారి జీవితాల నుండి పొందిన ప్రేరణను పంచుకున్నారు. దీంతో కార్యక్రమం విద్యార్థుల్లో ఆలోచనా శక్తి,వ్యక్తిత్వ వికాసానికి దోహదపడింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఇలాంటి కార్యక్రమాలు వారి వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. విద్యార్థు లకు పఠనం అలవాటు చేసుకోవాలని,మంచి పుస్తకాలు చదవడం ద్వారా జ్ఞానం పెంపొందు తుందని సూచించారు. మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు శృతి,హర్షిత, దుర్గా దేవి,శ్వేతనా దీప్తి, హర్షిణి,ఖుష్బు కుమారి,ప్రీతి కుమారి,సునీత కుమారి,హారికలను అతిథులు ప్రశంసిస్తూ బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో చదువు పట్ల ఆసక్తి మరింత పెరిగిందని,భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని నిర్వాహకులు తెలిపారు.

## ఉప్పల్‌లో మల్కాజ్‌గిరి నూతన కమిషనర్‌ను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**ఉప్పల్, (జనంసాక్షి):** మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ఐఏఎస్‌ను ఎమ్మార్పీఎస్ నాయకులు ఉప్పల్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, కేశవపాగ రామచందర్ తదితరులు పాల్గొన్నారు. కార్పొరేషన్ పరిధిలో షెడ్యూల్ కులాలు, అణగారిన వర్గాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని కమిషనర్‌ను విజ్ఞప్తి చేశారు. ప్రాంతంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, సామాజిక సంక్షేమ పథకాల సమర్థ అమలు కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యల పరిష్కారానికి తమ వంతు సహకారం అందిస్తామని నాయకులు తెలిపారు.

## పూడూరు మండలం గొంగుపల్లి గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాల



**పూడుర్ (జనంసాక్షి):** పూడూరు మండలం గొంగుపల్లి గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయించుకోవాలని గొంకుపల్లి గ్రామ సర్పంచ్ సత్తయ్య కార్యక్రమం ప్రారంభించిన గొంగుపల్లి సర్పంచ్ సత్తయ్య వెటర్నటీ డాక్టర్ రావు ప్ గ్రామంలో ఉన్న ప్రతి రైతుల పశువులకు గొంగుపల్లి గ్రామంలో ఉన్న ప్రతి రైతుల యొక్క పశువులకు గాలి కుంటు టీకాలు కంపలని సరిగా వేయించాలని ఏ ఒక్క రైతు పశువులను టీకాలు వేయించి డాక్టర్లకు సహకరించాలని కొంగుపల్లి గ్రామ సర్పంచ్ అన్నారు. సుమారుగా 145 పశువులకు గాలికుంటూ టీకాలు ఇవ్వడం జరిగింది అని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ రైతులు గ్రామ సర్పంచ్ కార్యదర్శి మరియు వెటర్నరీ డాక్టర్ రావుప్ పాల్గొని విజయవంతం చేశారు.

## ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య

**మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ నాయక్**

**కొడంగల్ , (జనంసాక్షి):** కొడంగల్ మున్సిపల్ కేంద్రంలో పాత కొడంగల్ తండాలో ప్రధానోపాధ్యాయులు రమేష్ నాయక్ ,ఉపాధ్యాయులు శివ విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడం వల్లనే 10 మంది విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం తండాకే గర్వకారణం అని కొడంగల్ మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ నాయక్ పాఠశాల విద్యార్థులను అధ్యాపకులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేయడం వల్లనే కొడంగల్ నియోజకవర్గంలో అత్యధిక సంఖ్యలో విద్యార్థులు గురుకుల పాఠశాలలకు ఎంపిక కావడం జరిగింద పేర్కొన్నారు. రాబోయే విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేస్తూ విద్యార్థిని విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పించే దిశగా మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్ సమక్షంలో ముందుకు సాగుతున్నామని తెలిపారు. వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## గుడిమల్కాపూర్ మార్కెట్ నుఅజిత్నగర్‌కు తరలించాలి

**స్పీకర్ కోరిన ఎమ్మెల్యే కాలే యాదయ్య**



**చేవెళ్ల, (జనంసాక్షి):** గుడిమల్కాపూర్ మార్కెట్ ను చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలంలోని అజీజ్ నగర్ కు తరలించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అసెంబ్లీలో స్పీకర్ ప్రసాద్ కుమార్ ను కోరారు. అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే కాల యాదయ్య మాట్లాడుతు.. గుడిమల్కా పూర్ మార్కెట్ ను అజీజ్ నగర్‌లోని ప్రభుత్వ స్థలంలో మార్కెట్ ఏర్పాటు చేస్తే చేవెళ్ల నియోజకవర్గంలో శంకర్ పల్లి, మొయినాబాద్, చేవెళ్ల, షాబాద్, నవాబ్ పేట్, వికారాబాద్, తాండూర్ రైతులకు ఎంతో మేలు కలుగుతుందని, రైతుల సౌకర్యార్థం కోసం గుడిమల్కాపూర్ మార్కెట్ ను తొందరగా నిర్మాణ కార్యక్రమాలు చేపట్టి వీలైనంత తొందరగా మార్కెట్ ను అజయ్ నగర్ కు తరలిస్తే ఉమ్మడి పశ్చిమ రంగా రెడ్డి జిల్లా రైతులకు ప్రయాణ సౌకర్యాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉంటుందని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు.


## ప్రభుత్వ పాఠశాల, ఆరోగ్య కేంద్రంను పరశీలించిన హైమారెడ్డి



**శామీర్ పేట్, (జనంసాక్షి):** మహిళా శక్తి మై వాయిస్ సంఘం రాష్ట్ర అధ్యక్షు రాలు హైమారెడ్డి ఆధ్వర్యంలో గురువారం రోజు మీ సమస్య మా పరిష్కారం అను కార్యక్రమంలో భాగంగా శామీర్ పేట్ డివిజన్ పరిధిలోని సింగాయపల్లి ప్రభుత్వ పాఠశాలను సందర్శించి మౌళిక వసతుల కల్పన, పాఠశాలలో నిర్వహనను అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి ప్రభుత్వ పాఠశాలలో పనితీరుని పరిశీలించారు. అలియాబాద్ మున్సి పాలిటీ పరిధిలోని పల్లె దవాఖనాను సందర్శించి అక్కడ ప్రజలకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్. హైమా రెడ్డి వ్యవస్థాపక అధ్యక్షురాలు మహిళా శక్తి మై వాయిస్ సంఘం, రమేష్ అంబటి మహిళా శక్తి ట్రెజరర్, బిజెపి నాయకులు మహేష్, బ్రహ్మ నంద రెడ్డి , శరత్ కుమార్, ప్రశాంత్ గౌడ్, రాకేష్ లు పాల్గొన్నారు.

## చేవెళ్ల కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలు ప్రశాతం

**అధ్యక్షునిగా పాటి మధుసూదన్ రెడ్డి ఎన్నిక**



**చేవెళ్ల, (జనంసాక్షి):** చేవెళ్ల కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలు ప్రశాతంగా జరిగాయి. చేవెళ్ల కోర్టు ఆవరుణలో గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో చేవెళ్ల బార్ ఆసోసియేషన్ అధ్యక్షుడుగా పాటి మధుసూధన్ రెడ్డి, ఉపాధ్యక్షుడులుగా ఎన్. చంద్రశేఖర్, ఎన్.మాధురి, జనరల్ సెక్రటరీగా పి. మల్లేష్, సహయ కార్యదర్శిగా రవీందర్ రెడ్డి, స్పోర్ట్స్ కల్చర్ కార్యదర్శిగా ప్రభాకర్ రెడ్డి, కోశాధికారిగా జనార్ధన్, లైబ్రేయన్ లుగా మహేష్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా బి.ఆనంద్, మహేష్, సుదర్శన్, ప్రవీణ్ రెడ్డి, మనీష, ప్రవీణలు తదితరులు ఎన్నిక అయ్యారు. నూతన బార్ అసోసియేషన్ కమిటీకి న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు.

## నేరాలు అరికట్టడానికి సీసీ కెమెరాలు అవసరం

**యువ నాయకుడు క్యాతం మధు క్రిష్ణ**



**శామీర్ పేట్, (జనంసాక్షి):** లక్ష్మాపూర్‌లో వున్న శ్రీ రాములగుట్ట దేవస్థానానికి యువ నాయకుడు క్యాతం మధు క్రిష్ణ సీసీ కెమెరాలను విరాళముగా అందచేసాడు. అన్ని గ్రామాలలో యువకులు ముందు ఉండి నేరాలను అరికట్టే విధముగా చర్యలు తీసుకోవాలనే శామీర్ పేట్ ఇన్స్ పెక్టర్ సాన శ్రీనాథ్ విజ్ఞప్తి మేరకు క్యాతం మధుక్రిష్ణ సీసీకెమెరాలను ఏర్పాటు చేయించి అందరికి ఆదర్శముగా నిలిచాడు. గతములో కూడా లక్ష్మాపూర్ గ్రామములో సీసీ కెమెరాలను తన స్వంత ఖర్చులతో ఏర్పాటు చేయించారు . సీసీ కెమెరాలు విరాళముగా ఇచ్చి దేవస్థానం రక్షణకు తన వంతు సహాయం చేసినందుకు దేవస్థాన కమిటీ ఛైర్మెన్ చిత్తయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి సింగం పవన్ కుమార్, గ్రామ పెద్దలు అభినందించారు.

## సిఎంసిని కలిసిన మణికొండ నాయకులు



**రాజేంద్రనగర్, (జనంసాక్షి):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజనని మణికొండ మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ కె. రామకృష్ణ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మణికొండ హుడా కాలనీ పరిధిలో ఉన్న పౌర సమస్యలు, మౌలిక వసతులు, కాలనీ అభివృద్ధికి సంబంధించిన అంశాలను కమిషనర్ కి వివరించి, త్వరితగతిన పరిష్కారం చేయాలని కోరారు. సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మణికొండ హుడా కాలనీ అంబియన్స్ కోర్ట్ యార్డ్ అసోసియేషన్ సభ్యులు, నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, నేత గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## షాబాద్ స్టోన్ కు ప్రత్యేక గుర్తింపు కల్పించాలి

- ప్రభుత్వ కార్యాలయాల్లో షాబాద్ స్టోన్ వినియోగించేలా ప్రత్యేక జీవో తీసుకురావాలి
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు (జనంసాక్షి):** షాబాద్ స్టోన్‌కు ప్రత్యేక గుర్తింపు కల్పించాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కోరారు. గురువారం అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. షాబాద్ స్టోన్ ప్రత్యేకతను అసెంబ్లీలో ప్రస్తావించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో షాబాద్ స్టోన్ వినియోగి ంచేలా ప్రత్యేక జీవో తీసుకురావాలని కోరారు. 40 నుండి 50 వేల కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి. టైల్స్ గ్రానైట్ రావడంతో జీవనోపాధి కోల్పోతు న్నారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

### బొంరాస్ పేట మండలంలో

## నేడు సీతారాముల కళ్యాణం

### ఘనంగా జరిగిన ఎదుర్కోలు కార్యక్రమం





**బొంరాస్ పేట, (జనంసాక్షి):** మండల పరిధిలోని బురాన్ పూర్,నాందార్ పూర్, బొంరాస్ పేట గ్రామాలలో సీతారాముల కళ్యాణ మహోత్సవానికి ఇప్పటికే అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. మండల కేంద్రంలో గురువారం సీతారాముల కళ్యాణ మహోత్సవంలో భాగంగా ఎదుర్కోలు కార్యక్రమము అంగరంగ వైభవంగా నిర్వహించారు.శుక్రవారం ఉదయం 10 గంటలకు సీతారాముల కళ్యాణం మహోత్సవం,మధ్యాహ్నం 1 గంటలకు తీర్థ ప్రసాద వితరణ మహా అన్నదానం, సాయంత్రం 5 గంటలకు సీతారాముల ఊరేగి ంపు కార్యక్రమము నిర్వహించడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ వీరేశలింగం, పురోహితులు జోషి సత్యనారాయణరావు తెలిపారు. కళ్యాణ మహోత్సవానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## రాజేంద్రనగర్ విభజనపై అసెంబ్లీలో

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అభ్యంతరం



**రాజేంద్రనగర్, (జనంసాక్షి):** ప్రస్తుతం జరుగుతున్న రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో జీహెచ్ఎంసీ పునర్వ్యవస్థీకరణ, డీ-లిమిటేషన్ లో రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని సైబరాబాద్, హైదరాబాద్, ఫ్యూచర్ సిటీగా మూడు వేర్వేరు పరిపాలనా విభాగాలుగా విభజించడంపై రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. డీ-లిమిటేషన్ సమయంలో ఎమ్మెల్యేను, స్థానిక ప్రజలను సంప్రదించకుండా నియోజకవర్గంలోని కొన్ని ప్రాంతాలను హైదరాబాద్ పరిధిలో కలపడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని సభ దృష్టికి తీసుకువచ్చారు. గతంలో హైదరాబాద్ పరిధిలో ఉన్న ప్రాంతాల్లో అభివృద్ధి ఆశించిన స్థాయిలో జరగలేదని, ప్రజల సౌకర్యార్థం రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని పూర్తిగా సైబరాబాద్ లేదా ఫ్యూచర్ సిటీ పరిధిలోకి తీసుకువచ్చి ఒకే కమిషనరేట్ కింద ఉంచాలని స్పీకర్ ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. అలాగే హనుమాన్ నగర్ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ భూమిలో పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలనే అంశాన్ని గతంలో అప్పటి మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లినా, అది ప్రభుత్వ స్థలం కావడంతో పట్టాలు ఇవ్వడం సాధ్యం కాదని చెప్పారని తెలిపారు. ఆ సమయంలోనే మంత్రిగా సబితా ఇంద్రారెడ్డి ఉన్నప్పటికీ, ఇళ్ల పట్టాలు ఇచ్చి ఉంటే పేదలకు ఉపయోగం అయ్యేదని పేర్కొంటూ, ఈ విషయంపై ప్రస్తుత ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అంశంపై స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని సభలో హామీ ఇచ్చారు.

# శేరిలింగంపల్లి జోన్ పరిధిలో సానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి

### సిఎంసి కమిషనర్ సృజన



**శేరిలింగంపల్లి, (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి జోన్ పరిధిలో సానిటేషన్ పై ప్రత్యేక దృష్టిని సారించాల్సిన ఆవశ్యకతను సీనియర్ ఐఏఎస్ అధికారిణి, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన తెలిపారు. ఈ మేరకు శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే పర్యవేక్షణలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్ర మానికి గురువారం సిఎంసి కమిషనర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జోన్ పరిధిలోని ఆయా సర్కిళ్ల ఉప కమిషనర్లు, సర్కిల్ వైద్యాధికా రులు, శానిటేషన్ విభాగం డిప్యూటీ ఇంజనీర్లు, శానిటరీ సూపర్వైజర్స్ తదితర అధికారులతో కలిపి సిఎంసి కమిషనర్ ప్రత్యేక సమీక్ష సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం శానిటేషన్ నిర్వహ ణ, నగర అభివృద్ధికై చేపడుతున్న ప్రత్యేక ప్రణాళి కా కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా అమలు చేయడానికి నిర్దిష్టమైన కార్యాచరణతో ముందుకు సాగాలని అధికారులకు సూచించారు. శేరిలింగం పల్లి జోన్ పరిధిలోని శానిటేషన్ వింగ్ కు సంబంధించి వివిధ విభాగాల అధికారులంతా ఇతర విభాగాల అధికారులతో సమన్వయాన్ని కొనసాగిస్తూ బాధ్యతాయుతంగా విధి నిర్వహణను చేపట్టాలని, ఎలాంటి అలసత్వానికి తావు ఉండకూడదని స్పష్టం చేశారు. జోన్ పరిధిలోని ప్రతి సర్కిల్, సర్కిళ్ల పరిధిలోని ఆయా కాలనీ, బస్తీలలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టిని సారించి ఎక్కడ అపరిశుభ్రతకు తావియ్యని విధంగా శానిటేషన్ సిబ్బందితో వివిధ రూపాలలో పనులను నిర్విఘ్నంగా చేపట్టాలని ఆదేశించారు. బహిరంగ ప్రదేశాలలో చెత్తాచెదారానికి తావు లేకుండా గార్బేజ్ వల్నరి పాయింట్స్(జివిపి) ని దశలవారీగా నిర్మూలించడానికి జోన్ పరిధిలో ఇప్పటికే ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. రోడ్లపై నిర్లక్ష్యంగా చెత్త వేసే వారి విషయంలో కఠినంగా వ్యవహరిస్తు న్నామని, నగదు జరిమానా, వారి వ్యవహార శైలిని బట్టి అవసరమైతే చట్టప్రకారం చర్యలకు కూడా తీసుకోవడం జరుగుతుందని, ప్రజలంతా దీనిని దృష్టిలో ఉంచుకొని పరిసరాల పరిశుభ్రతకు, ఇంటింటి చెత్త సేకరణకు పూర్తిగా సహకరించాలని సూచించారు. విజ్ఞప్తి చేశారు.

## పశువులకు గాలికుంట టీకాలు వేయించాలి

- సబ్సిడీ గడ్డి విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా పశువైద్యధికారి శ్రీనివాస్ రావు



**మహేశ్వరం, (జనంసాక్షి):** పశువులకు గాలికుంట టీకాలు వేయించాలని జిల్లా పశువైద్యాధికారి శ్రీనివాస్ రావు రైతులకు సూచించారు.గురువారం మహేశ్వరం మండలంలోని సిరిగిరిపురం గ్రామంలో పశువులకు గాలికుంట వ్యాధి నిరోధక టీకాలు వేశారు.అనంతరం మహేశ్వరం మండల కేంద్రంలోని పశు వైద్యశాలను సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా పశువైద్యధికారి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ...పశువులకు గాలికుంట వ్యాధి రాకుండా రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.585 పశువులకు గాలికుంట వ్యాధి నిరోధక టీకాలు వేశామని వెటర్నరీ ఎడీఏ డాక్టర్ లలిత తెలిపారు.రైతులకు 75 శాతం సబ్సిడీతో గడ్డి విత్తనాలను మహేశ్వరం పశు వైద్యశాలలో అందుబాటులో ఉన్నాయన్నారు.అందరూ సద్వినియోగం చేసుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిరిగిరిపురం రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

### మొయినాబాద్ మున్సిపల్ చైర్మన్ దుబ్బా సోనియా దర్శన్

**మొయినాబాద్, (జనంసాక్షి):** పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని మొయినాబాద్ మున్సిపల్ చైర్మన్ దుబ్బా సోనియా దర్శన్ పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో పర్యటించి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భం గా చైర్మన్ దుబ్బ సోనియా దర్శన్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలతో పాటు వీధులను రోడ్లను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిషన్ జాకీర్ అహ్మద్, కౌన్సిలర్ విక్రంరెడ్డి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఆటో డ్రైవర్ మృతికి తోటి ఆటో డ్రైవర్ల సంతాపం

### కుటుంబానికి ఆర్థిక సాయం.



**ధారూర్ (జనంసాక్షి):** మండల పరిధిలోని మైలారం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ ఏసోప్.తండ్రి బుజ్జయ్య.వయసు 40 సంవత్సరాలు. అనారోగ్య కారణంగా మృతిచెందడం గ్రామంలో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.ఆయన ఆకస్మిక మరణంతో కుటుంబ సభ్యులు. స్నేహితులు .తోటి ఆటో డ్రైవర్లు దిగ్భ్రాంతికి గురయ్యారు.మృతుడికి బార్య ఉండగా పిల్లలు ఎవరు లేరు.ఈ సందర్భంగా మైలారం గ్రామంలోని ఆటో డ్రైవర్లు కలిసి మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.ఇలాంటి కష్టసమయంలో తోటి మనిషికి తోడుగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని వారు తెలిపారు.భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ ఇబ్బందుల్లో ఉన్న ఆటో డ్రైవర్లకు సహాయం అందించే చర్యలు తీసుకుంటామని డ్రైవర్లు పేర్కొన్నారు.

### ప్రతి ఒక్కరు తప్పనిసరిగా టాపిక్

## నియమ నిబంధనలు పాటించండి

### మోమిన్ పేట ఎస్సై భరత్ భూషణ్.

**మోమిన్ పేట (జనంసాక్షి):** సమాజంలో ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని మోమిన్ పేట ఎస్ఐ భరత్ భూషణ్ పేర్కొన్నారు. గురువారం మోమిన్ పేట మండల కేంద్రంలోని న్యూ బస్టాండ్ వద్ద ప్రయాణికులు ఆటో డ్రైవర్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రయాణికుల క్షేమం కోరే ట్రాఫిక్ నియమ నిబంధనలను విధించిందని తప్పనిసరిగా వాటిని పాటించినప్పుడే మన ప్రయాణం సురక్షితంగా తమ గమ్యాన్ని చేరుకోవచ్చు అన్నారు. అలాగే వాహనదారులు తప్పనిసరిగా బెల్టును ధరించి ఫోన్లో మాట్లాడుతూ అతివేగంగా వాహనాలను నడప వద్దని ఆటో డ్రైవర్లకు వాహనదారులకు సూచించారు. తమ వాహనాలకు నంబర్ ప్లేట్లు లేకుండా నడపడం, అలాగే ఒక వాహనం నంబరు మరొక వాహనం ఉపయోగించి వాడుతున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుం టామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,ఆటో డ్రైవర్లు, ప్రయాణి కులు తదితరులు పాల్గొన్నారు.

